జ్వాల

# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.
DASHANEWS
.COM

శుక్రవారం 13 03 2026

సంపుటి 1 సంచిక 111

పేజీలు : 04

PRGI No :
TGTEL/25/A4195



దశ

మిమ్మల్ని అభిమానించే,
మీరు కోరుకున్న వారికి,
బంధు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు
తెలియజేయండి.

అతి తక్కువ ధరలకే యాడ్స్

పుట్టిన రోజు శుభాకాంక్షలు
విదేశీయానం/ స్వదేశాగమనం
ఉద్యోగ, పదవీ విరమణ
వివాహ వార్షికోత్సవం

7337 54 6647
9848 28 8850


# గ్యాస్ కోసం ప్రజల బారులు



**దశ, రంగారెడ్డి:**
రాజేంద్రనగర్ ప్రాంతంలో గ్యాస్ కి సంబంధించిన బుకింగ్లు ఆగిపోవడంతో ఏజేన్సీల దగ్గర ప్రజలు బారులు తీరుతున్నారు. ఇప్పటికే బుకింగ్లు దాదాపుగా తీసుకున్నారు. అయినప్పటికీ గ్యాస్ సరఫరా ఆలస్యం కావడంతో చాలామంది అయోమయంలో పడుతున్నారు. అగ్ని ధ్వచ్ ఇండియన్ గ్యాస్ సర్వీస్ చింతల్ మెట్ గోదాం లో ఇప్పటికే ప్రజలంతా బారులు తీరి గ్యాస్ రావడం లేదని చెప్తున్నారు. గ్యాస్ సరఫరా మాకు ఏ విధంగా వసుంది ఆ విధంగా జనాలకు సరఫరా చేస్తున్నామని ఏజెన్సీ ప్రతినిధి కుమార్ గౌడ్ తెలిపారు. గ్యాస్ సరఫరా రాకపోవడంతోనే బుకింగ్లని ఆపడం జరిగింది గ్యాస్ సర్ఫర రాగానే వెంటనే బుకింగ్ చేసుకున్న ప్రతి ఒక్కరికి గ్యాస్ అందజేస్తామని అన్నారు.

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు..



**దశ, హైదరాబాద్:**
ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల కోసం 2 వేల 6 వందల 76 ఎగ్జామ్ సెంటర్ల ఏర్పాటు చేసారు. 5 లక్షల 28 వేల 239 మంది విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలు జరగనున్నాయి. 8096958096 మీ సేవ a వాట్సప్ మొబైల్ నెంబర్ కు హై మెసేజ్ తో విద్యారులు హాల్ టికెట్ పొందే అవకాశం వుంది. హాల్ టికెట్ మీద క్యూ ఆర్ కోడ్ తో ఎగ్జామ్ సెంటర్ లొకేషన్ తెలుసుకునే అవకాశం వుంది. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో 92.78 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు.




# సూర్యాపేట ఫార్మా కంపెనీలో ప్రమాదం

**దశ, సూర్యాపేట :**
సూర్యాపేట లో ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగింది. కోహన్స్ కంపెనీ లో ఎఎన్ఎఫ్డీ యూనిట్ లో డ్రైయర్ పేలి గ్యాస్ లీకయింది. ఘటనలో ఐదుగురు కార్మికులు అస్వస్థత కు గురయ్యారు. వారిని ఆస్పత్రికి తరలించారు. కోహన్స్ కంపెనీ ముందు స్థానికులు ఆందోళన కు దిగారు. కంపెనీని తరలించాలని డిమాండ్ చేసారు.

మిగతా 2లో

## నేరేడ్మెట్‌లో ఎక్సైజ్ సీఐ జ్యోతి భర్త ఆత్మహత్య..

02




# హైదరాబాద్‌కు నెట్‌ఫ్లిక్స్

నెట్‌ఫ్లిక్స్ సంస్థ విస్తరణకు
భారత్ ఫ్యూచర్ సిటీలో స్థలం
కేటాయించడానికి సిద్ధం..
2047 నాటికి 3 ట్రిలియన్
ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యంతో.
విప్లవాత్మకమైన మార్పులకు వేదిక.
హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్
ఐలైన్ స్టూడియోను ప్రారంభించిన సీఎం.

**దశ, హైదరాబాద్ :**
నెట్‌ఫ్లిక్స్ సంస్థ విస్తరణకు భారత్ ఫ్యూచర్ సిటీలో అవసరమైన స్థలం కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను నిర్వహించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ కార్యాలయం కూడా ఈ మహానగరం నుంచి కొనసాగించాలని అభిలషించారు. దేశంలో ముంబై తర్వాత హైదరాబాద్‌లో రెండో అతిపెద్ద నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోను ముఖ్యమంత్రి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఐలైన్ స్టూడియో ప్రారంభంతో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల్లో హైదరాబాద్ విప్లవాత్మకమైన మార్పులకు వేదిక కానుంది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తరుణం వచ్చేసింది. నెట్‌ఫ్లిక్స్

మిగతా 2లో


# రికార్డుల ర్యాపిడో... రోజుకు 10లక్షలరైడ్లు..

భారతదేశంలో అతిపెద్ద,
అందుబాటు ధరల
మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌గా
ఎదిగిన ర్యాపిడో..
హైదరాబాద్‌లో
రోజుకు సుమారు 1.5
లక్షలకుపైగా రాపిడో
రైడ్లు మెట్రో స్టేషన్లతో..




**దశ, హైదరాబాద్:**
భారతదేశంలో అతిపెద్ద, అందుబాటు ధరల మొబిలిటీ ప్లాట్‌ఫామ్‌గా ఎదిగిన ర్యాపిడో ఇప్పుడు హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణాలకు కీలక భాగస్వామిగా మారుతోంది. నగరంలో ప్రయాణించే ప్రజలు తమ రోజువారీ ప్రయాణాలను సులభంగా పూర్తి చేసుకునేందుకు రాపిడో మొదటి మైలు, చివరి మైలు ప్రయాణాలను కలిపే ముఖ్యమైన సేవగా నిలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో రోజుకు సుమారు 1.5 లక్షలకుపైగా రాపిడో రైడ్లు మెట్రో స్టేషన్లతో అనుసంధానమై జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ప్రయాణికులు తమ ఇంటి నుండి మెట్రో స్టేషన్‌కు చేరుకోవడానికి లేదా మెట్రో స్టేషన్ నుంచి తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి రాపిడో బైక్‌లు, ఆటోలను విస్తృతంగా వినియోగిస్తున్నారని తేలింది. అంతేకాకుండా, రాపిడో యాప్ ద్వారా రోజుకు దాదాపు 30,000 మెట్రో టికెట్లు బుక్ అవుతున్నాయి.

మిగతా 2లో




# ఇంటర్నెట్ పై ట్యాక్స్...

స్మార్ట్‌ఫోన్ యూజర్లు, ఇంటర్నెట్ ప్రియులకు
కేంద్ర ప్రభుత్వం పెద్ద షాక్
ఇంటర్నెట్ డేటా వాడకంపై కొత్తగా
ట్యాక్స్ వేసే ఆలోచనలో కేంద్ర సర్కార్
ఈ కొత్త ట్యాక్స్ వస్తే అది సామాన్యుల
జేబులకు అదనపు భారం

**దశ, హైదరాబాద్:**
స్మార్ట్‌ఫోన్ యూజర్లు, ఇంటర్నెట్ ప్రియులకు కేంద్ర ప్రభుత్వం పెద్ద షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇంటర్నెట్ డేటా వాడకంపై కొత్తగా ట్యాక్స్ వేసే ఆలోచనలో కేంద్ర సర్కార్ ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. జనవరి నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన టెలికాం రివ్యూ మీటింగ్‌లో ఈ ప్రతిపాదన తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ప్రజల్లో స్క్రీన్ అడిక్షన్‌ను తగ్గించాడానికి ఈ దిశగా ప్రభుత్వం

మిగతా 2లో

# ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్

## ముగిసిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..



**దశ, న్యూఢిల్లీ:** తెలంగాణ ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలందరికీ క్లీన్‌చిట్ ఇస్తూ ఇటీవల స్పీకర్ తుది నిర్ణయం వెలువరించిన సంగతి తెలిసిందే.


ఈ క్రమంలోనే స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని.. ఇక ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. దీంతో ఆ 10 ఎమ్మెల్యేలకు భారీ ఊరట లభించింది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు విచారణ ముగిసినట్లు ప్రకటించింది. ఈ వ్యవహారంలో

..మిగతా 2వ పేజీలో →

**దశ, హైదరాబాద్:**
తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేడు ఢిల్లీలో యూపీఎస్సీ కమిటీ సమావేశమై.. రాష్ట్రం పంపిన ఐదుగురు ఐపీఎస్‌ల నుంచి ముగ్గురి పేర్లను ఖరారు చేయనుంది. సీనియారిటీలో సీవీ ఆనంద్ ముందుండగా.. మహిళా అధికారికి అవకాశం ఇవ్వాలనుకుంటే శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. యూపీఎస్సీ పంపే ముగ్గురి జాబితా నుంచి ప్రభుత్వం ఒకరిని ఎంపిక చేస్తుంది. తెలంగాణకు ఇప్పటి వరకు పూర్తికాలపు డీజీపీ లేరు. ప్రస్తుతం శివధర్ రెడ్డి ఇంఛార్జ్ డీజీపీగానే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పూర్తికాలపు డీజీపీ ఎంపిక ప్రక్రియ చివరి దశకు చేరుకుంది.

# కొత్త డీజీపీ ఎవరు...?

సీనియారిటీలో సీవీ ఆనంద్ ముందుండగా..
మహిళా అధికారికి అవకాశం ఇవ్వాలనుకుంటే
శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాల పేర్లు పరిశీలనలో..
ఇంఛార్జ్ డీజీపీగానే కొనసాగుతున్నా శివధర్ రెడ్డి



యూపీఎస్సీ నేతృత్వంలోని కమిటీ ముగ్గురు అర్హత కలిగిన సీనియర్ ఐపీఎస్‌ల జాబితాను ఖరారు చేసేందుకు నేడు సమావేశం కానుంది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ భేటీకి కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర సాయుధ పోలీస్ బలగాల హెడ్, రాష్ట్రం నుంచి సీఎస్ రామకృష్ణారావు సభ్యుల హోదాలో అటెండ్ కానున్నారు. తెలంగాణకు పూర్తికాలపు డీజీపీ లేకపోటవంతో డీజీపీ ఎంపికకు తుది జాబితాను యూపీఎస్సీకి పంపించాలని సుప్రీంకోర్టు

..మిగతా 2వ పేజీలో →



# రాష్ట్రంలో ఆగమయిన వ్యవసాయం

## జగదీష్ రెడ్డి.

**దశ, నల్గొండ:**
దేవరకొండ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సమక్షంలో,కాంగ్రెస్ మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య తో పాటు 400 కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది.. కేవలం పోలీస్ శాఖ మాత్రమే పని చేస్తోంది. అది కుడా కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా పని చేస్తున్నది. జిల్లాలో ఇద్దరు మంత్రుల ఉన్న శుద్ధ దండగ. సాగర్ కింద, ఎస్ఎల్బీసీ

మిగతా 2లో